తీన్మార్
తెలుగు దినపత్రిక

మన దౌత్యనీతికి ప్రాతిపదిక ఏమిటి?

'ప్రపంచంలో అతి పెద్ద దౌత్యవేత్తలు శ్రీకృష్ణుడు, హనుమంతుడు' అని విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ ఇటీవల ముంబైలో తన పుస్తకావిష్కరణ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'హనుమంతుడు దౌత్యనీతికి మించి వ్యవహరించి శ్రీలంకకు నిప్పు పెట్టి వచ్చాడుటీ శ్రీకృష్ణుడు అందుకు భిన్నంగా ఓపికగా వ్యవహరించి శిశుపాలుడు వంద తప్పులు చేసే వరకూ వేచి చూసి ఆ తర్వాత తల నరికి చంపాడు' అని జైశంకర్ అన్నారు. జరాసంధుడు, ద్రోణుడు తదితరులను వధించేందుకు శ్రీకృష్ణుడు అనుసరించిన 'వ్యూహాత్మక వంచనల' గురించి కూడా ఆయన వివరించారు. ఇతిహాసాలు, చరిత్ర పుటలలోని అనేక సంఘటనలు మన నిత్య జీవితంలో కూడా కనపడతాయి. ప్రహ్లాదుడు లాంటి సచ్ఛీలుడు కూడా కొన్ని సందర్భాల్లో అబద్ధాలు మాట్లాడవచ్చునని చెప్పాడు. వర్తమానంలోనూ రావణుడు, దుర్యోధనుడు లాంటి పాత్రలు మనకు తారసపడతాయి. మన జీవితాలకు సమీపంగా ఉన్నందువల్లే మహాభారతం లాంటి ఇతిహాసాలు ఇప్పటికీ కాలగర్భంలో కలిసిపోకుండా నిలిచిపోయాయి. నిజానికి భారతదేశంలో చాలా మంది మేధావులు, తాము చేస్తున్న వాదనలను సమర్థించుకోవడానికి విదేశీ పండితుల ఉవాచల్ని ఎక్కువగా ఉటంకిస్తుంటారు. ఇవి మితిమీరినప్పుడు భారతదేశంలో మేధావులు లేరా, లేక భారతదేశం ఒక అపరిణత మార్గంలో ఉన్నదా అన్న అనుమానాలు కలుగుతాయి. ఇతిహాసాలు, ప్రాచీన సాహిత్య, సంస్కృతులకు చెందిన వారిని అటుంచినప్పటికీ ఆధునిక కాలంలో మేధావులుగా పరిగణన పొందిన వివేకానందుడు, అంబేద్కర్, మహాత్మాగాంధీ, నెహ్రూ, రాజాజీ, ఎంఎన్ రాయ్, తరిమెల నాగిరెడ్డి లాంటి వారిని కూడా ఉటంకించడం అరుదుగా కనపడుతుంది. వీరందరూ ఒకే భావజాలం కలవారు కాకపోవచ్చు కాని సమాజంలో మార్పుల విషయంలో ప్రత్యామ్నాయం గురించి యోచించినవారు. అయితే పౌరాణిక, ఐతిహాసిక ఉదాహరణలతో ఆధునిక సమాజంలో జరుగుతున్న పరిణామాల గురించి వివరించడం సరైనదేనా? ఆలోచించాల్సిన విషయమిది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విపరీత పరిణామం బాగా కనపడుతోంది. ప్రతిదానికీ పొంతన ఉన్నా, లేకపోయినా ఒక సంస్కృత వాక్యం ఉటంకించడం, పురాణ పురుషుల చర్యల్ని ఉదహరించడం పరిపాటి అయిపోయింది. నేటి కాలంతో పొసగని అభూతకల్పనలు, అద్భుతాలతో ప్రస్తుత చర్యల్ని సమర్థించుకోవడం ఎల్లెడలా కనిపిస్తోంది. వాట్సాప్ యూనివర్సిటీల్లో ఇలాంటి గత కాల యాత్రికులు అధికంగా కనిపిస్తున్నారు. సంఘ్ పరివార్ పెద్దల దృష్టిని ఆకర్షించడానికి, తమ పదవులు కాపాడుకోవడానికి పౌరాణిక విశేషాలు ఉటంకించే వారు కూడా లేకపోలేదు. అయితే ఇలాంటి ఉదాహరణలు జైశంకర్ లాంటి వారు ఇస్తున్నారంటే అది మనుగడ కోసమా, లేక చిత్తశుద్ధితో మాట్లాడుతున్నారా అని యోచించాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో మనం శ్రీకృష్ణుడిలా వ్యవహరిస్తున్నామా, లేక హనుమంతుడిలా ప్రవర్తిస్తున్నామా అనేది జైశంకర్ చెప్పగలరా? మనం ఏం చేయకపోయినా సమర్థించుకోవడానికి పురాణాల్లో, ఇతిహాసాల్లో ఏదో ఘట్టం ఉండనే ఉంటుంది సుమా! ప్రపంచ దేశాలతో ఏ దేశ సంబంధాలు అయినా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉంటాయి. కాలం తెచ్చిన, తెస్తోన్న మార్పులే ఆ సంబంధాలకు ప్రాతిపదికగా ఉంటాయి. సమయం మనది కానప్పుడు వ్యూహాత్మక మౌనం పాటించాల్సిన అవసరం కూడా ఏర్పడుతుంది. భారతదేశం చాలా చిన్న దేశమని, చైనా వంటి పెద్ద దేశంతో యుద్ధం చేయలేమని జైశంకర్ ఆ మధ్య ఏ వ్యూహం ప్రకారం ప్రకటించారు? భారత-చైనా సత్సంబంధాలు మెరుగుపడినప్పుడే ఈ శతాబ్దం ఆసియాది అవుతుందని కూడా ఆయన అంతకు ముందు ప్రకటించారు. అత్యంత కీలకమైన జీ-20 దేశాల సమావేశాలు మన అధ్యక్షతన దేశంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సమయంలో భారతదేశం ఏ సందేశం ఇస్తున్నదన్న విషయమై ప్రపంచం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. ఒకవైపు జీ%--%20 సమావేశాలు జరుగుతుండగా అత్యంత కీలకమైన షాంఘై కోపరేషన్ ఆర్గనేజేషన్ తొలి మంత్రిత్వ స్థాయి సమావేశం కూడా వచ్చే వారం ఢిల్లీలో జరుగనున్నది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జీ- 20, వచ్చేఏడాది ఎస్‌సిఒ శిఖరాగ్ర సమావేశాలు భారతదేశంలోనే జరుగనున్న రీత్యా ప్రపంచ రాజకీయాల్లో భారతదేశం ఎలాంటి పాత్ర పోషిస్తుందన్న విషయం స్పష్టం కానున్నది. ఈ రెండు సమావేశాల్లోనూ రష్యా, చైనాల పాత్ర అత్యంత కీలకం. ఈ సమావేశాలకు చైనా రాకపోతే ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోవడమే కాక చైనాపై ఆర్థికంగా ఆధారపడిన అనేక దేశాలు కూడా గైర్హాజరయ్యే ప్రమాదం ఉన్నది. ఎంత మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ గురించి మాట్లాడుతున్నప్పటికీ, ఇప్పటికీ విదేశీ వాణిజ్యంలో మనం చైనాపై ఆధారపడి ఉన్నాం. గత ఐదేళ్లలో చైనా నుంచి మన దిగుమతులు 29 శాతం పెరిగాయని మన వాణిజ్య మంత్రే గత ఏడాది లోక్ సభలో ప్రకటించారు. ఈ సమావేశాల్లో భారత్‌ను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి చైనా, రష్యాలు కూడా ప్రయత్నిస్తున్నాయి. సరిహద్దు వివాదాల రీత్యా భారత్, చైనాల మధ్య సంక్లిష్టమైన సంబంధాలు నెలకొనివున్నాయి. జీ%--%20, ఎస్‌సిఒ శిఖరాగ్ర సమావేశాల మూలంగా కొద్దికాలం ఈ వివాదాలను ప్రక్కన పెట్టేందుకు ఉభయదేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందుకే బాలిలో జరిగిన శిఖరాగ్ర సమావేశానికి మోదీ వెళ్లి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కరచాలనం చేశారు. జైశంకర్ తాజా ప్రకటనలను కూడా ఈ నేపథ్యంలోనే చూడవలసి ఉంటుంది. అయితే ఇండోనేషియా వంటి చిన్నదేశం జీ-20కి నాయకత్వం వహించడానికీ, మనం నాయకత్వ వహించడానికి ఎంతో తేడా ఉన్నది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇప్పటి వరకూ ఇంచుమించు 75 దేశాల్లో పర్యటించారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో తానే చక్రం తిప్పుతునట్లుగా వ్యవహరించారు. భారతదేశం విశ్వగురు స్థానం పొందుతున్నట్లు మనం చెప్పుకున్నాం. అయితే, ఇటీవల జరిగిన జీ%--%20 దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలోనే కాదు, ఆర్థిక మంత్రుల, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశాలు కూడా సంయుక్త ప్రకటనను విడుదల చేయడంలో విఫలమయ్యాయి. అన్ని చోట్లా ఉక్రెయిన్ యుద్ధమే అడ్డువచ్చింది. అమెరికాతో పాటు పశ్చిమ దేశాల ఒత్తిడి వల్ల చర్చలు ముందుకు సాగలేదని రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లవ్రోవ్ ప్రకటించారు.

దాడి హేయమైన చర్య : ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రజలంతా సంఘటితంగా కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలి

మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్

100 సీట్ల గెలుపే లక్ష్యం... అదే ప్రభుత్వ ధ్యేయం

హన్మకొండ, అక్టోబర్ 31 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడు అనే ఆకాశతో కాంగ్రెస్ నాయకులు గుండాలను రావిడిలను ప్రోత్సహించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులపై భౌతిక దాడులను ప్రోత్సహించడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ప్రభాకర్ రెడ్డి పైన భయంకరమైన దాడి చేయడం వల్ల వారికి ప్రాణహాని కలిగిందని డాక్టర్లే చెబుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కత్తిపోటు ఇంకో అర ఇంచు లోపలికి వెళ్తే ప్రాణాలే పోయావని డాక్టర్లు అన్నారని అన్నారు. ఈ దాడిని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాస్వామ్య వాదులంతా తీవ్రంగా ఖండిస్తున్నరని అన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల హృదయాలను గెలవాలని, మెజారిటీ ప్రజలు ఏ వ్యక్తి కావాలో ఆ వ్యక్తిని ఎన్నుకుంటారు తప్ప ఇలాంటి దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రౌడీలను గుండాలను ప్రోత్సహించి గెలవాలని కలలు కంటుందని, ఇలా చేయడం ఇది మొదటిసారి చివరిసారి కాదని గతంలో చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ గుండాలను రౌడీలను ప్రోత్సహించి గద్దె దించే వరకు అనేక దుశ్చర్యాలకు పాల్పడ్డారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసిఆర్ గాంధేయ మార్గంలో ఉద్యమాన్ని చేశారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని బిఆర్ అంబేద్కర్ ఆలోచనలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అనేక వర్గాల కోసం బీసీ బందు, దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, సకాలంలో రైతులకు ఎరువులు అందించడమే కాకుండా నాణ్యమైన విత్తనాలను అందించి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నా రన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు వేదికలలో రైతులకు శిక్షణనిస్తూ అందరి మన్ననలు పొందుతున్నా రన్నారు.

అందుకే కేసిఆర్ ను దేశం కావాలంటుందని, తెలంగాణ మోడల్ ను దేశం కోరుకుంటుందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అమలు కాని హామీలను ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు కాక నానా ఇబ్బందులు పడుతుందని ప్రజలను కూడా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. గ్యారెంటీ లేని పథకాలతో గెలిచిన ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. అక్రమంగా డబ్బును పంచి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. కానీ తెలంగాణ ప్రజలంతా మా బతుకులు బాగుపడాలంటే కెసిఆర్ ను గెలిపించాలని కోరుకుంటున్నారన్నారు. గులాబీ కండువా, జెండా ఉన్న వారిని ప్రజలంతా ఆదరిస్తున్నారని, ఎక్కడికెళ్లిన బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మేనిఫెస్టో లో ఉన్నటువంటి నెరవేర్చడమే కాకుండా పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం అనేక అంశాల్లో అభివృద్ధిని సాధించిందన్నారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, కలెక్టర్, ఆర్ డి ఓ, ఎమ్మార్వోలకు దశలవారీగా కాంగ్రెస్ కుట్రలపైన వినతి పత్రాలు అందజేస్తామని అన్నారు.

ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అని 100 సీట్లు గెలిచి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోకి అధికారంలోకి వస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ కమిటీ ఇంచార్జ్ మర్రి యాదవ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జన్ను జకార్య, పులి సారంగపాణి, నార్లగిరి రమేష్,పులి రజనీకాంత్, వర్ధమాన్ జనార్ధన్, వీరగంటి రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మర్రి నిరంజన్ రెడ్డి భవిష్యత్ కార్యాచరణ సమావేశం

- అత్యధిక సంఖ్య లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని సాయి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి తన అనుచరులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు మర్రి నిరంజన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను, కార్యకర్తలు, నాయకులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న సందర్భాలను గుర్తుచేస్తూ అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడిని గుర్తించకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు. నాయకులు కార్యకర్తలు నాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ రాలేదని ఎవరు కూడా అధైర్య పడోద్దని అన్నారు. కార్యకర్తలు నాయకులు నా అభిమానులు నిరాశ చెందొద్దు అన్నారు. సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి, కౌన్సిలర్ గా నియోజకవర్గంలో అభివృద్ధి కృషి చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి పునరాలోచించి పార్టీ టికెట్,బి ఫామ్ మర్రి నిరంజన్ రెడ్డి కి కేటాయించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. నిత్యం ప్రజలలో ఉండే నాయకుడికి కాకుండా ఎన్నికల సమయంలో తిరిగే నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం చాలా బాధాకర విషయం అన్నారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న తనకే కాంగ్రెస్ పార్టీ బీఫామ్ కేటాయించాలని అన్నారు. గత 23 సంవత్సరాలుగా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశానన్నారు. కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించానన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు ఎవరు ఏ ఆపదలో ఉన్న వారిని పరామర్శించి ఆర్థిక సాహాయం అందించి అండగా నిలిచాను అన్నారు. ఈ సంవత్సరం కూడా ఎలక్షన్స్ ముగిసిన వెంటనే స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందిస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ప్రజలు కోరుకుంటున్నారు అని, కరోనా విపత్కర పరిస్థితిలో నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా బయట తిరగలేదన్నారు. తాను నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ కి, ఆర్థిక సాహాయంతో పాటు నిత్యవసర సరుకులు,కరోనా కిట్స్ అందించానని తెలిపారు. నా అనుచరులు, అభిమానులు, కార్యకర్తల సూచన మేరకు మరో రెండు రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంఎన్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు తధితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే

- తెలంగాణ ప్రజల మేలుకోరే ఏకైక పార్టీ బిఆర్ఎస్
- తాండూరు గడ్డ పైలట్ రోహిత్ రెడ్డి అడ్డా
- పైలెట్ రోహిత్ రెడ్డి తిరుగులేని శక్తి
- జిల్లా జడ్పిటిసి ప్రమోదిని దేవి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విటల్ నాయక్

తాండూరు, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని జిల్లా జడ్పిటిసి ప్రమోదిని దేవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విటల్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం యాలాల మండలం భానుపూర్ తోపాటు అన్న సాగర్, పగిడియాల్, బాగాయి పల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే మాతృమూర్తి జిల్లా జడ్పిటిసి ప్రమోదిని దేవితో కలిసి స్థానిక నాయకులు గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పిటిసి ప్రమోదిని దేవి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలోనే గిరిజన తండాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి తండాలను గ్రామపంచాయతీలు గా తీర్చిదిద్దారని తెలిపారు. అదేవిధంగా గిరిజనుల సంక్షేమం కోసం బంజారా భవనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చొరవతోనే యాలాల మండలంలోని ప్రతి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే అధికంగా అభివృద్ధి చేసి చూపించామని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. జిల్లా జడ్పిటిసి ప్రమోదిని దేవి గిరిజన దుస్తులు ధరించి ప్రతి ఒక్కరిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బోయిని సాయిలు బసిరెడ్డి అశోక రెడ్డి శేఖర్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలు సాగవు

- దుబ్బాక అభ్యర్థిపై కత్తిదాడి హేయం
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో గెలవలేము అని తేలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలకు తెరలేపిందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తమ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత ఒకరు కత్తితో దాడి చేయడాన్ని రోహిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో తమ పార్టీ అభ్యర్థికి తృటిలో ప్రాణాపాయం తప్పిందని గుర్తుచేశారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఎన్నికలలో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం చాలా సిగ్గు చేటు అని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను హత్య చేసి ఎన్నికలలో గెలవాలి అనే కాంగ్రెస్ ఆలోచన విధానం గర్హనీయం అని అన్నారు. ప్రజల మనస్సులు గెలుచుకొని ఎన్నికలలో గెలవాలి తప్ప ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను అడ్డుతొలగించుకొని గెలవాలని భావించడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఈ తరహా నెత్తుటి రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఆశాంతి సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత కత్తితో చేసిన దాడిని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఖండించకపోవడాన్ని రోహిత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలను తెలంగాణ ప్రజలు హర్షించబోరని అన్నారు.

నాయిబ్రహ్మన కుటుంబాన్ని పరామర్శించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): ఇటీవల చుక్కల నరేష్ అనే నాయిబ్రహ్మనుడు అనారోగ్యంతో మరణించినాడు. ఇట్టి విషయం తెలుసుకున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి సంతాపం తెలియజేసి, ఫోన్ ద్వారా భార్య పవిత్రతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, నందిమల్ల రమేష్, కులసంఘ నాయకులు మోహన్, కృష్ణయ్య, ఆంజనేయులు, సంపత్, నాగరాజు, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతక్కకే మా మద్దతు అంటున్నగ్రామాల ప్రజలు

- ప్రతి ఒక్కరికి అండగా వుంటా
- ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

గోవిందరావు పేట్, అక్టోబర్ 31 (తీన్మార్ న్యూస్): మంగళవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా గోవిందరావు పేట్ లో బడే నాగజ్యోతి మాట్లాడుతూ అందరికి అన్ని రకాలుగా అండగా వుంటాను అని కెసిఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి దృన హత్యలను తొలగించాడన్నారు. రైతు బంధు రైతు బీమా ఇచ్చి రైతుల పాలిట దేవుడు అయ్యాడు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు పరిపాలించి ఎవరికీ న్యాయం చెయ్యలేదు, కెసిఆర్ పది సంవత్సరాలలోనే అభివృద్ధి అంటే ఏంటో చూపాడు, ఒక రైతుకు వుండే గోసలన్ని వారికీ తెలిసి అన్ని విధాలా అభివృద్ధి చేసి బంగారు తెలంగాణ, పసిడి తెలంగాణగా తీర్చి దిద్దిన నేత మన కెసిఆర్, ఇంకా రాబోయే రోజులల్లో జనం నాడి తెలిసిన మన నేత కొత్త పథకాలు ప్రవేశపెడుతాడు అని మాట ఇవ్వడం ఇచ్చిన మాట నిలబెట్టుకునే మంచి మనసున్న నేత మన కెసిఆర్ అని అన్నారు. మీ ఊరిలో వున్నా అన్ని సమస్యల పరిష్కారం కై నా వంతుగా అన్ని విధాలుగా సహకారం చేస్తా అని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మంత్రి మల్లారెడ్డి

జవహర్ నగర్, అక్టోబర్ 31(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్, మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు మిగతా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి సీట్లు అమ్ముకుంటున్నాయని వారు ఏ విధంగా ప్రజలకు సేవ చేస్తారో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ ని ఎదుర్కోలేక దొంగ దాడులు చేస్తున్నారని ఎంపీ కొత్త ప్రభాకర్ పై దాడి హేయనీయమైన చర్యా అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. అత్యధిక మెజార్టీ జవహర్ నగర్ నుండే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవం

డిండి, అక్టోబర్ 31 (తీన్మార్ న్యూస్): ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మంగళవారం డిండి మండలంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించడం జరిగింది. భారత దేశంలో 1920లో మొట్ట మొదటిసారిగా ఏర్పడిన సంఘం ఏఐటియుసి. నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని వడదుడుకులు వచ్చినా వారి సమస్యల సాధనకై పోరాటాలు నిర్వహిస్తున్నది. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని పీఎస్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ఆరోగ్య భీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నో పోరాటాలు నిర్వహిచాము, ప్రభుత్వాలు ఎన్ని మారిన కార్మికుల సమస్యల కొరకు ఎవరు కృషి చేయాలని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్. కనకాచారి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుష్పక లింగమయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘ మండల అధ్యక్షులు, రామావత్ జవహర్ లాల్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు, బలమూరి లక్ష్మయ్య, పరమేష్, భారతి, రవి, నరసింహ, సుజాత, లక్ష్మమ్మ, ఏఐఎస్ఎఫ్, నాయకులు వినయ్ తదిరులు పాల్గొన్నారు.

సర్వం కోల్పోయింది...
సహాయం కోసం ఎదురు చూపు

- షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్దం
- దిక్కు తోచని స్థితిలో రోడ్డున పడి
- ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు
- అయ్యా మీరే దిక్కు అని చూస్తున్న అభాగ్యురాలు

పాలేరు, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్దం అయి సర్వం కోల్పోయిన వృద్ధురాలు రోడ్ మీద పడ్డ ఘటన కూసుమంచి మండలం లో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలం లోని గట్టు సింగారం గ్రామం ఎస్సి కాలనీలో చెందిన మేడిపల్లి తిరుపతమ్మ భర్త చనిపోవడంతో ఒంటరిగా బ్రతుకు వెళ్లతీస్తుంది. ఉన్న ఒక్క కొడుకు బ్రతుకు దెరువు కోసం కానరాని దూరానికి వెళ్ళి పని చేసుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం సమయంలో కరెంట్ షాట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్దం అయి ఇంట్లోని బియ్యం, బట్టలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, ఇంట్లో సామాను, టీవీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఆసమయంలో తిరుపతమ్మ ఇంట్లో లేకపోవడంతో ఇంటి పక్కన వాళ్ళు చూసి చుట్టూ పక్కల వాళ్లకు చెప్పగా మంటలు ఆర్పందుకు ప్రయత్నం చేసిన అప్పటికే ఇంట్లో మొత్తం మంటలు అలుముకున్నాయి. ఇంట్లో వస్తువులు అన్ని మంటలో కాలిపోయాయి. దీంతో కనీసం ఇంట్లో వండుకోవడానికి బియ్యం లేక సామానులు లేక కట్టుకొనికి బట్టలు లేక అవస్థలు పడుతుంది.

అసలుకే నిరు పెదరాలు రెక్కాడితే గాని డొక్కాడని ఆ అవ్వ దిక్కు తోచని స్థితిలో పడింది. సర్వం కోల్పోయిన తిరుపతమ్మ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తూ రెండు రోజులు గడిచిన పరిస్థితి మారక దిక్కుతోచని స్థితిలో పడింది.

జోరుగా సాగుతున్న బీర్ల ఐలయ్య ప్రచారం

ఆలేరు టౌన్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలో రెండవ రోజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యప్రచారం కొనసాగుతుంది. అలేరు మండలం మంతపురి, శర్బనపురం, గోలనుకొండ, తూర్పుగూడెం, కొల్లూరు, మందనపల్లి, టంగుటూరు, శారజిపేట, గ్రామాల్లో బీర్ల ఐలయ్య ప్రచారం జోరుగా సాగుతుంది. కాగా కాంగ్రెస్ పార్టీలో పెద్దఎతున్న చేరికలు జరుగుతున్నాయి. బొమ్మాలరామరం మండలం వాలుతాండ, సీతతాండ నుండి ఆత్మకురు మండల కేంద్రం రామ్ నగర్ కాలనీ నుండి గుండల మండలం మరిపడిగా గ్రామల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ప్రచారానికి వచ్చిన బీర్ల ఐలయ్య కు పెద్ద ఎత్తున్న ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్లు అమలు చేస్తామన్నారు. రైతులు, కౌలు రైతులకే కాకుండా వ్యవసాయ కూలీలకు కూడా ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతకు పెద్దపీట వేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం బీర్ల ఐలయ్య తెలిపారు.

కూసుమంచి గ్రామ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కనకం యాకుబ్

పాలేరు, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): కూసుమంచి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కనకం యాకుబ్ నియమిస్తూ మంగళవారం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కనకం యాకోబు మాట్లాడుతూ కూసుమంచి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావుకు నాపై నమ్మకం ఉంచి నన్ను ప్రతిపాదించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొరివి, వెంకటరత్నం, ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వినోద, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునిగంటి రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, సర్పంచులు చెన్న, మోహన్, సూర్యనారాయణ రెడ్డి, ఖాదర్ బాబు, పద్మ సత్యనారాయణ రెడ్డి, భానోత్ వెంకన్న, ఎంపీటీసీలు మాదాసు ఉపేందర్, బానోత్ సుజాత సత్యం, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు ఎడవల్లి ముత్తయ్య, బొల్లికొండ పుష్పలత శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హఫీజుద్దీన్, కనకం మైసయ్య, జొన్నలగడ్డ రవి, ఎండి కలీం, భారీ వీరభద్రం, బాసు నాయక్, అంబాల లింగయ్య, భీష్మాచారి, సోంద్, రమేష్ రెడ్డి, కిరణ్, మీరా మధుసూదన్ రావు, జనార్ధన్ గౌడ్, కొండ మైపాల్, సైదా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

రాజపేట, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచే సత్తా లేక హత్య రాజకీయ లకు పాల్పడుతున్నారన్నారు. దుబ్బాక లో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం కాంగ్రెస్ కుట్రే అని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. ఇలాంటివి ప్రోత్సహిస్తున్న రేవంత్ రెడ్డి ని అధ్యక్ష పదవి నుండి, పార్టీ నుండి తొలగించి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్ లక్ష్మి, మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతల పురి భాస్కర్ రెడ్డి, సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, విజిలెన్స్ కమిటీ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోగుల జస్వంత్, బెడిదే వీరేశం, గోపగానియాదగిరి, రఘునాథపురం ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్,గుర్రం నరసింహులు, ములుగు సోమలింగం గుప్త, ఠాకూర్ ప్రమోద్ సింగ్,రేగు సిద్దులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జశ్వంత్, ఠాకూర్ ప్రమోద్ సింగ్,ఎర్ర గోకుల రాజు, బిల్లకూరు రాజు, సిరిపంగా మహేష్, గజ్జల రాజు,గంధ మల్ల సురేష్,మండల బిఆర్ఎస్ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్

ఆలేరు టౌన్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): ఓటమి భయంతోనే కాంగ్రెస్. బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకుల పై దాడులకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ మంగళవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ 13 ఏండ్ల పాటు నడిపారు. రాష్ట్రాన్ని సాధించారు. శాంతి యుతంగా ప్రశాంతంగా! గత పదేండ్లుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలిస్తున్నారు. తూటా పేలకుండా కర్ఫ్యూ రాకుండా! ఒకప్పుడు అనేక అలజడులతో అతలాకుతలమైన తెలంగాణను తల్లి కోడి పిల్లల్ని కాపాడుకున్నట్టు రక్తపు చుక్క చిందకుండా కేసీఆర్ కాపా డుకుంటూ వస్తున్నారు. ఫలితంగానే గత పదేండ్లుగా శాంతికి చిరునామాగా మారింది. ఇటువంటి తెలంగాణలో అధికారం కోసం కాంగ్రెస్, బీజేపీలు చిచ్చు పెడుతున్నాయని కేసీ ఆర్ చెప్పిన మాట నేడు నిజమైంది. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. చేసింది ఒక కాంగ్రెస్ కార్యకర్త తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సర్వంలో ఒక అభ్యర్థిపై హత్యాయత్నం జరగడం బహుశా ఇదే మొదటిసారి విపక్షాలకు, తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఎప్పటి నుంచో చెప్పున్నారు. అనేక సార్లు ఆవేదన కూడా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతల, ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి, బీజేపీ నేతలు బండి సంజయ్, అర్వింద్, ఈటల రాజేందర్ తదితరుల మాటలు, చేతలు ఏ మాత్రం బాగాలేవని, ఈ విద్వేష ధోరణి సమాజాన్ని విషపూరితం చేస్తున్నదని, ప్రజల మనసులు కలుషితం అవుతున్నాయని, ఇది తెలంగా ఆకు మంచిది కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక సర్పంచ్ అరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రాఘవపురం సర్పంచ్ బక్కరాం ప్రసాద్, మందనపల్లి సర్పంచ్ కోటగిరి పాండరీ, పిఏసిఎస్ డైరెక్టర్ ఆరే మల్లేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు జంగ స్వామి, జనగామ వెంకట పాపిరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, యువజన విద్యార్థి మండల అధ్యక్షులు అయిలి కృష్ణ, మామిడాల భానుచందర్, పరశురాము, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం
- దేవరకద్ర లో బిఆర్ఎస్ కు వరుస షాక్ లు
- పార్టీలోకి క్యూ కదుతున్న బీఆర్ఎస్ నాయకులు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో తీర్థం
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ మహేష్ గౌడ్



దేవరకద్ర ప్రతినిధి, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూధన్ రెడ్డి జియంఆర్ ఆధ్వర్యంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ మహేష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మడి కొత్తకోట మండలం మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ రావుల జితేందర్ నాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మహదేవన్ గౌడ్, నెల్విడి మాజీ సర్పంచ్ కొండన్న యాదవ్, నెల్విడి వార్డ్ మెంబర్ కొండన్న, టీడీపీ నుండి దంతనూర్ మాజీ సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి, దంతనూరు మాజీ ఎంపీటీసీ నాగరాజుగౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు తిరుపతయ్య యాదవ్, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూధన్ రెడ్డి జిఎంఆర్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని భావించిన నేతలు ఎక్కువ మంది క్యూ కడుతున్నారని కోరారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కుటుంబం మాత్రమే అన్ని రకాలుగా లబ్ది పొందిందని తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదని అన్నారు. రాష్ట్ర ప్రజానికమంతా మీరు చెప్పే మాయమాటలు నమ్మి మరోసారి మోసపోరని మార్పు మొదలైంది రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. మీ పాలనపై విరక్తి చెంది అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్ని వర్గాల ప్రజలకు సమాన అభివృద్ధి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట,మదనపూర్ మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వనపర్తి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

- సంపూర్ణ మద్దతు తెలిపిన వనపర్తి జిల్లా సోషల్ మీడియా టీం

వనపర్తి టౌన్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): ఈరోజు గాంధీభవన్ లో ఉక్కు మహిళ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మరియు ఉక్కుమనిషి కేంద్ర హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసిన ఘనంగా నివాళులర్పించిన వనపర్తి జిల్లా సోషల్ మీడియా టీం రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డినీ ప్రకటించిన సందర్భంగా సోషల్ మీడియా టీం చిన్నారెడ్డి సార్ గెలుపు కోసం పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, జిల్లా సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, గణపురం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి.అజీమ్, ప్రతాప్, గోపాల్పేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్, కే.చంద్రశేఖర్, రేవల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్, రామ్ చందర్, శ్రీరంగాపురం సోషల్ మీడియా కోఆర్డినేటర్, సోప్పరి రమేష్, పెబ్బేర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, శ్రీకాంత్ పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద యాత్రలో అడుగడుగునా ప్రజల నీరాజనాలు

- మంగళహారుతులు,
  పూలమాలలతో ఘన స్వాగతం
- పలుకుతున్న మహిళలు
- నాతోనే తాండూర్ అభివృధి సాధ్యం
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూర్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): బషీరాబాద్ మండల పరిధిలోని ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బషీరాబాద్ మండలంలోని కంసాన్‌పల్లి, ఎక్మయి ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాండూర్ అభివృధి నాతోనే సాధ్యం అన్ని అన్నారు ఎన్నికల తర్వాత మెనిపోస్టలో ఉన్న అన్ని పతాకాలు అందరికీ అందిస్త అన్ని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు సర్పంచ్ లు ఎంపీటీసీలు, యువత, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

- మనిగిల్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం
- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

వనపర్తి టౌన్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి వనపర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి కూతురు తేజస్విని గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం పెద్ద మందడి మండలం మనిగిల్ల గ్రామంలో వారు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కష్టం చేసి ప్రజలకు చేరువలో ఉన్న నాయకుడిని ప్రజలు విస్మరించరని అందుకు నిదర్శనం 2018 ఎన్నికలు అని వనపర్తి చరిత్రలోనే అత్యధిక మెజారిటీ ని ఇవ్వడం జరిగింది వారు గుర్తు చేశారు. ప్రజలు ఎంత మెజారిటీ ని ఇచ్చారో అంతే వేగంగా అభివృద్ధి చేసి చూపించాడని మరొకసారి ఆశీర్వదించి భారీ మెజారిటీని అందిస్తే మరింత అభివృద్ధి కి అనుక్షణం మంత్రి నిరంజన్ రెడ్డి పని చేస్తారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మధులత, అక్కల జ్యోతి, అనురాధ, సాయి లీల, కొమ్ము లక్ష్మీ తదితర మహిళ నాయకురాలు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మోహన్, సూర్యవశం గిరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

కారు పార్టీకి బేజారు... కాంగ్రెస్ పార్టీకి హుషారు

- కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికల జోష్
- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేస్తూ కాంగ్రెస్

పార్టీలో చేరికలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ లో చేరే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ నసీరుద్దీన్ బృందం, బాటసింగారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు సాలం ఖాన్, పసుమాముల గ్రామం నుండి బిజెపి నాయకులు,మంచాల మండలం చాంద్ ఖాన్ గూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ గ్రామ యువకులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. అబ్దుల్లాపూర్ మెట్, పెద్ద అంబర్ పేట పరిసర ప్రాంతాల ఆర్ఎంపి వైద్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి పూర్తి సంఘీభావం తెలియజేసారు. వీరందరితో పాటు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు తధితరులు ఉన్నారు.

రిపోర్టర్ బత్తిని శోభన్ బాబుకు సంతాపం ప్రకటన

- ఆల్ ఇండియన్ ఫారెన్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పిలుట్ల రఘు
- ఆపదలో ఆదుకుంటాను, ప్రతి కుటుంబ బిడ్డనై తోడుంటాను

గరిడేపల్లి, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో సాక్షి టీవీ ఛానల్ పాత్రికేయుడు బత్తిని శోభన్ అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న ఎఐఎఫ్బి పార్టీ సింహం గుర్తు అభ్యర్థి పిల్లుట్ల రఘు పూలదండ వేసి శోభనకు నివాళు లర్పించారు. రఘు మాట్లాడుతూ గతంలో శోభనకు ఆరోగ్యం బాగా లేనందున సహాయం అడగగా 1లక్ష 30 వేల రూపాయలు హాస్పిటల్ బిల్లు చెల్లించడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టు మిత్రులను ఎల్లవేళలా ఆదుకుంటానని పార్టీలో ఉన్న అవినీతి నాయకులను స్వార్థపరులను నమ్మవద్దని అన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న తనకు ప్రజలతోపాటు పాత్రికేయ మిత్రులు సహకరించాలని కోరారు. ఈ సంతాప కార్యక్రమంలో పొనుగోడు గ్రామస్తులు, రఘు అన్న అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, సింహం గుర్తు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నమిలే హై స్కూల్ లో పోలీసు కళాబృందం ప్రదర్శన

రాజపేట, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): తెలంగాణ పోలీసుశాఖ - రాచకొండ కమిషనరేట్ పరిధిలోని, రాజపేట పోలీసు స్టేషన్ ఎస్సై సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేమిల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన, జాగృతి పోలీసు కళా బృందం చేత, విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్, దుర్వ్యసనాల బారిన పడకుండా ఉండటానికి అవసరమయిన చక్కటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, లాప్ టాప్ ల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు పాటిస్తే మంచిదని తెలిపారు. సైబర్ క్రైమ్ లో కంప్లైంట్ ఇవ్వడానికి 1930 నంబర్ కు, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి 100 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మైసయ్య, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, కానిస్టేబుళ్లు శ్రీధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కళాకారుడు కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చటి తెలంగాణలో చిచ్చు పెట్టొద్దు

- ప్రభాకర్ రెడ్డి పై దాడి హేయమైన చర్య
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

ఎన్నికల కార్యాలయం
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం
కిషన్‌రెడ్డి గారి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండించారు. 2014, 2018 ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో లేని అలజడులు మళ్లీ కాంగ్రెస్ సృష్టిస్తుందన్నారు. అభ్యర్థులపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు చెప్పుకొని ఓట్లు అడగాలి కానీ హత్య రాజకీయాలు ప్రోత్సహించడం సరికాదన్నారు. అలజడులు సృష్టిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి సంస్కృతి లేదన్నారు. ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని పిసిసిని ఆ పార్టీ నాయకత్వం ఖండించాలని కోరారు. వెంటనే క్షమాపణ చెప్పాలి. దాడికి ప్రేరేపించిన వారిపై సైతం చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు, దాడులను రాష్ట్ర ప్రజల గమనిస్తున్నారన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో క్యాడర్ లేని కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ కార్యకర్తల వెంటపడుతుందన్నారు. మళ్లీ తమ కార్యకర్తల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ పార్టీ విధానాలు చెప్పుకొని ఓట్లు అడగాలని బీఆర్ఎస్ కార్యకర్తలను గురి చేస్తే సరికాదన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు 6 గ్యారంటీలు

- తాండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

పెద్దేముల్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): పెద్దేముల్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలు అనగా గొట్లపల్లి, హన్మపూర్, గిర్మాపూర్, జయరాం తాండ, ఉప్యా నాయక్ తండ, ఓంటి మామిడి తాండ, దారుని వాగు తాండ, బండమీదిపల్లి, సిద్దన్న మదుగు తాండ, ఆత్కూర్ తండా, ఆత్కూర్, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బయ్యని మనోహర్ రెడ్డి పర్యటించారు బయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను 100 శాతం తూచా తప్పకుండా కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. ఏ గ్రామంలో చూసిన కాంగ్రెస్ పార్టీ వెంటే ప్రజలు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ జడ్పిటిసి, ధ్దారాసింగ్, వికారాబాద్ మహిళా అధ్యక్షురాలు శోభరాణీ, పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, లోంక్క నర్సింహులు, ఎస్ నారాయన్ రెడ్డి, మారేపల్లి గోపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, రియాజ్, రాజు, కిరణ్, మల్లప్ప, బంద్యప్ప, నజీర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): జిల్లాలోని వలిగొండ మండలం, అరూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొడితల నాగరాజు అధ్యక్షతన మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అరూర్ బీఆర్ఎస్ యూత్ కమిటీని ఎనుకున్నారు. యూత్ అధ్యక్షులుగా బసని మచ్చగిరి, ఉపాధ్యక్షుడు పుదురి మహేష్, బత్తిని మచ్చగిరి, కార్యదర్శి ఓరుగంటి మధుసూధన్, నిమ్మల నిఖిల్, ప్రధాన కార్యదర్శి సరగండ్ల మచ్చగిరి, సంయుక్త కార్యదర్శి ఎండీ సలీమ్, కోశాధికారి కల్లెం ఉదయ్, సోషల్ మీడియా కన్వీనర్ పోలేపాక మధు ని ఏనుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ లు ఆవుల నర్సింహా, తుమ్మల సంతోష్, సింగిల్ విండో చైర్మన్ చిట్టెడి వెంకట రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు ఉచిత డెంటల్ చెకప్ క్యాంప్

శ్రీ ఆర్.కె హాస్పిటల్ మరియు
చావా ఫౌండేషన్
ఉచిత దంత వైద్య శిబిరం
శ్రీ ఆర్.కె హాస్పిటల్

INNER WHEEL CLUB
BHUVANAGIRI
చావా ఫౌండేషన్

భువనగిరి టౌన్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): చావా ఫౌండేషన్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ వారిచే ఇండియా మిషన్ స్కూల్ నందు ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం నందు దంత వైద్య నిపుణురాలు డాక్టర్ చావా అశ్లేష పాల్గొన్నారు. డాక్టర్ ఆధ్వర్యంలో పాఠశాలల్లోని 250 మంది పైన విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి వారికి ఉన్న సమస్యలను మరియు వాటి యొక్క ట్రీట్మెంట్ విధానాన్ని పూర్తిగా వివరించి విద్యార్థులకు అవసరమ మందులను మరియు టూత్ పేస్ట్ లను శ్రీ ఆర్కే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జుడా, ప్రిన్సిపల్ జోసఫ్, సి డబ్ల్యు సి చైర్మన్ బండారు జయశ్రీ, ఇన్నర్ వీల్ క్లబ్ భువనగిరి పాస్ట్ ప్రెసిడెంట్ లావణ్య, తదితరులు హాజరయ్యారు.

ఎన్నికల ప్రక్రియ పై అధికారులు పూర్తి అవగాహన ఉండాలి

– జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): పోలింగ్ ప్రక్రియ, ఈవిఎం యంత్రాల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను 1005 ప్రిసైడింగ్ అధికారులకు, 1005 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఈవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, మాక్ పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలి, కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం –7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్‌లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర రావు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్ శిక్షణ, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి, రిటర్నింగ్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీలో పూరి సురేష్



వనపర్తి టౌన్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీ చేస్తానని వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి తెలిపారు. సంవత్సరాల నుండి వనపర్తి నియోజక వర్గంలో ప్రజాసేవలో ఉంటూ కరోనా సమయంలో ప్రభుత్వ ఉన్నత అధికారు లకు, విలేకరులకు తన సొంత డబ్బులతో ఉచితంగా కరోనా మందు పంపిణీ చేశానని చెప్పారు. నాకు ఒకసారి అవకాశం ఇస్తే ఓట్లు వేసి నన్ను గెలిపిస్తే వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి చట్టసభలలో చర్చించి అభివృద్ధి చేస్తానని పూరి సురేష్ అన్నారు.

కూసుమంచిలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

పాలేరు,అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ (40) వ వర్ధంతిని కూసుమంచి మండల కేంద్రంలో సీనియర్ నాయకుడు ఎండీహఫీజుద్దిన్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేశారు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, సర్పంచ్ చెన్న మోహన్, మహిళా నాయకురాలు వినోద, సీనియర్ నాయకులు జుకూరీ గోపాల్ రావు, జొన్నలగడ్డ రవి కుమార్, కొరివివెంకటరత్నం, గుండా దామోదర్ రెడ్డి, యడవల్లి రాంరెడ్డి, కనకం మైసయ్య, బాసు నాయక్, ఎండీ కలిం, బెల్లంకొండ కిరణ్, పల్లెబోయిన శ్రీనివాస్, వాడిత్య సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఎస్పీ లో చేరికలు

– బీఎస్పీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నేతలు

తాండూర్, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): రాంపూర్ నుండి వెంకట్ ముదిరాజ్, మరియు జింగూర్తి నుండి నరేష్ గౌడ్ లు తమ అనుచరులతో బీఎస్పీ లో చేరారు. అయితే బీఎస్పీ తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ ముదిరాజ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వెంకట్ ముదిరాజ్, నరేష్ గౌడ్ మాట్లాడుతూ, ఇన్ని రోజులుగా దోపిడీ నాయకులకు,పార్టీలకు ఎన్ని సేవలు చేసిన మమ్ములను గుర్తించలేదు, కావున మాకు ఆత్మగౌరవం లేని చోట మేము ఉండలేము అని, మాకు ఆత్మగౌరవం ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీ కావున మేము బీఎస్పీ లో చేరుతున్నాము అన్నారు. అదేవిధంగా తాండూర్ లో చంద్రశేఖర్ ముదిరాజ్ ను గెలిపించి అసెంబ్లీకి పంపుతామని తెలిపారు. ఇందులో బీఎస్పీ తాండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ దొరశెట్టి సత్యమూర్తి, బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సొంశెట్టి జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మునిపంపుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మహిళ కమిటీ ఎన్నిక

రామన్నపేట, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదేశాల మేరకు, మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభరాణి అధ్వర్యంలో మునిపంపుల గ్రామ మహిళా కాంగ్రెస్ సభ్యుల సమక్షంలో గ్రామ శాఖ మరియు కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షురాలుగా సద్దల మంగమ్మ, కార్యదర్శి గా మేకల ఇందిరమ్మ, సహ కార్యదర్శి గా అయ్యడపు కవిత, ఉపాధ్యక్షురాలు గా బతుల నర్సమ్మ, కోశాధికారి గా రచ్చ విజయ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమీటి సభ్యులు తలపల్లి ధనమ్మ, కంభంపాటి ధనమ్మ, యాదాసు లక్ష్మమ్మ, గాదె సరిత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు వివరాలు టీమ్ లు పంపవలసిన నివేదికలపై దిశానిర్దేశం

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు పంపవలసిన నివేదికలపై జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా అధికారులకి దిశానిర్దేశం చేశారు. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్షన్ ఎక్స్పెండీచర్ టీమ్ లోని అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్లు, నియోజక వర్గాల నోడల్ అధికారులు, అకౌంటింగ్, వీడియో వీవింగ్ టీముల సభ్యులతో సమావేశమై నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే నాటి నుండి ఎన్నికల కమిషన్ నిర్ధారించిన రేట్ల ప్రకారం ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, ఎక్స్పెండీచర్ మానిటరింగ్ నోడల్ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గైహాజరైన అధికారులకి షోకాజ్ నోటీసులు జారీ

- ప్రారంభమైన శిక్షణా కార్యక్రమం - మొదటి రోజు 23 మంది గైహాజరు

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): సాధారణ ఎన్నికలు 2023 పురస్కరించుకుని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం నాడు 23 మంది గైర్హాజరు అయినందున వారికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 3 రోజులలో సంజాయిషీ సమర్పించాలని ఆదేశించారు. అనివార్య కారణాల రీత్యా హాజరు కాని వారికి రేపు బుధవారం నాడు ఉదయం 9.00 గంటలకు శిక్షణా తరగతులకు హాజరు కావడానికి అవకాశం కల్పించారు. అదే విధంగా నేడు రెండవ రోజు శిక్షణకు హాజరు కాబోయే వారు తప్పనిసరిగా హాజరుకావాలని సూచిస్తూ, ఎవరైనా గైర్హాజరు అయితే ఎన్నికల నియమావళి ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఎన్నికల విధులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా ఆదేశాలు

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(తీన్మార్ న్యూస్): ఎన్నికల విధులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే. జెండగే సూచించారు. మంగళవారం ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. నామినేషన్స్, ఎక్స్పెండిచర్, పోలింగ్, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, ఈవీఎం సంబంధించిన ఫార్మాట్ మెటీరియల్ మేనేజ్మెంట్ ప్లాన్ పూర్తి చేయాలని, అబ్జర్వర్స్, టీములకు, పోలింగ్ రోజు సెక్టార్ల వారిగా కావలసిన వాహనాల కోసం పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని, వెహికిల్స్ కండిషన్, సిబ్బందిని సమకూర్చాలని ఆదేశించారు. స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటు వేసే విధానం, ఓటరు చైతన్యంపై కళాశాలల విద్యార్థులతో ర్యాలీలు, కార్యక్రమాలు చేపట్టాలని, యువత పెద్ద ఎత్తున ఓటింగులో పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించాలని, చేపట్టిన కార్యక్రమాలను డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. ఎంసిసి. నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, సి–విజిల్ ఫిర్యాదుల ను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.

దివ్యాంగులు, 80 సం.ల పైన వయస్సు వారికి పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేస్తామనే వారికి రవాణా సౌకర్యం కల్పించాలని, వీల్ చైర్స్ నడిపించడానికి కావలసిన వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియాలో పెయిడ్ న్యూస్, అభ్యంతరకర వార్తలను పరిశీలించాలని, ఫేస్ బుక్, ట్విట్టర్ ఇతర సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికలలో పనిచేసే వాహనాల డ్రైవర్లు, క్లీనర్లకు కూడా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించేందుకు సంబం ధించి ఫామ్–12 అందించాలని సూచించారు.

ఎన్నికల నిర్వహణ లో నోడల్ అధికారుల పాత్రపై పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రణాళిక బద్ధంగా ఎన్నికల విధులు నిర్వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు,వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

బృహత్ ప్రణాళిక ముసాయిదాపై ఆందోళన..

నిర్మల్ :ఇప్పటికీ 30 ఏళ్లు దాటింది. నిబంధనల ప్రకారం 15 ఏళ్లకోసారి మాస్టర్‌ప్లాన్ రివైజ్డ్ చేయాల్సి ఉన్నా.. ఈ విధానం అమలు కాలేదు. పాదతే అమలు అవుతోంది.”ప్రస్తుతం జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్ ముసాయిదాపై చర్చ జరగుతోంది. ముసాయిదాలో ప్రతిపాదించిన జోన్లపై కొంతమంది రైతులు, ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దాదాపు వందకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిన్నంటికీ పరిగణలోకి తీసుకుంటామని ‘పుర’ పాలకులు, అధికారులు స్పష్టం చేస్తున్నా.. వారిలో అయోమయం నెలకొంది. కామారెడ్డి, జగిత్యాల పట్టణాల కొత్త మాస్టర్‌ప్లాన్ ముసాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని మంజులాపూర్ శివారు ప్రాంతంతోపాటు కంచెరోని చెరువు కింద భూములను పరిశ్రమల జోన్‌గా ప్రతిపాదించారు. ప్రధాన రహదారికి దూరంలో ఉన్న ఈ భూములను పరిశ్రమల జోన్ ఎలా పెడతారంటూ రైతులు వ్యతిరేకించడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వీటి మార్పు చేయిస్తామని ‘పుర’ పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్ : జిల్లా కేంద్రం శివారు ప్రాంతమై బంగల్‌పేట్ సమీపంలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం నివాస, వాణిజ్య భవనాలు, లేఅవుట్లకు అనుమతి ఇవ్వరు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే ఉంటుంది. వాస్తవానికి బంగల్‌పేట్ సమీపంలో ఇళ్లు ఉన్నాయి. దీనికి కొద్ది దూరంలోనే నూతన కలెక్టరేట్ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు. సిద్ధాపూర్ ప్రాంతంలో సర్వే నెంబర్లు 131 నుంచి 139 వరకు, 146, 171, 172, 173, 225, 229లను ఇందులో చేర్చారు. ఈ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు అయోమయంలో పడ్డారు. ఈ సర్వే నంబర్లను మాస్టర్‌ప్లాన్ నుంచి తొలగించి రెసిడెన్షియల్ జోన్‌గా చేయాలని అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. బంగల్‌పేట్ చెరువు సమీపంలో ప్రతిపాదించారు. ఈ జోన్ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరు. గ్రీన్ జోన్‌గా చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఆ ప్రాంత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ దరఖాస్తులు అందజేశారు.పట్టణంలోని బంగల్‌పేట్ చెరువు కట్ట కిందిభాగం నుంచి వ్యవసాయ భూముల మీదుగా విశ్వనాథ్‌పేట్‌లోని పాత జాతీయ రహదారి–7 వరకు వంద అడుగుల రోడ్డును మాస్టర్‌ప్లాన్ ముసాయిదాలో ప్రతిపాదించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బంగల్‌పేట్ చెరువు కట్ట మీదుగా విశ్వనాథ్‌పేట్ వరకు ఓ రోడ్డు ఉన్నా.. దానిని వెడల్పు చేయకుండా ప్రతిపాదించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నిస్తున్నారు. గతంలో పట్టణ సమీపంలోని సోఫినగర్, వెంకటాపూర్ శివారు ప్రాంతాలు పరిశ్రమల జోన్ పరిధిలో ఉండటంతో అక్కడ ఇళ్లు, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త మాస్టర్‌ప్లాన్‌లో రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరుతున్నారు.

అక్రమాలు అనేకం.. కూల్చివేతలు స్వల్పం

మంచిర్యాల:మంచిర్యాల జిల్లాలో లే అవుట్ లేకుండా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పురపాలక చట్టం 2019లోని 172 (16) ప్రకారం ఇలాంటి కొత్త ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఈ చట్టంలోని నిబంధనలు అడ్డు వస్తుండటంతో అక్రమార్కులు కొత్తదార్లు వెదుకుతున్నారు. ముందుగా రెండు, మూడు గుంటల వ్యవసాయ భూమి కింద వెంచర్లను విడగొట్టి ముందుగా ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత నాలా కింద మార్పు చేసుకుని, మరోసారి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని టీఎస్ బీపాస్ పోర్టల్ నుంచి అనుమతి కోరుతున్నారు. ఈ తరహాలో మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలికల పరిధిలోని శివారు గ్రామాల్లో అక్రమ లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయా పురపాలక సంఘాల కమిషనర్లు కొత్తప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదంటూ మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశారు. దీంతో నాలుగైదు రోజుల కింద నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. . నస్పూర్ పట్టణంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం నిర్మిస్తుండగా, జిల్లా కోర్టు తదితర ఇతర ముఖ్యమైన భవనాలు ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల పట్టణశివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు కొరత ఉండటంతో, స్థిరాస్తి వ్యాపారుల కన్ను ప్రధానంగా నస్పూర్‌పైనే ఉంది.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



దస్తురాబాద : బీఆర్ఎస్ హయాంలోనే ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 29 కల్యాణలక్ష్మి, రూ. 3 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ముస్లింలకు రంజాన్ తోఫాను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి పంపిణీ చే శారు. అంతకుముందు మండల కేంద్రంలో దొమ్మరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 2 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. మున్యాల తండాలోని భీమన్న గుడికి మట్టిరోడ్డు నిర్మాణం కోసం ఆమె భూమిపూజ చేశారు. ఎలక్షన్లు దగ్గర పడుతున్నాయని, గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పర్యటిస్తూ లేనిపోని మాటలు చెబుతున్నారని, వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూ చించారు. పని చేసే ప్రభుత్వాన్ని గుర్తించి, బీఆర్ఎస్ వెంట ప్రజలు ఉండాలని కోరారు. కాగా, ఎమ్మెల్యేకు వీవోఏలు వినతి పత్రం అం దజేశారు. పార్టీ బలోపేతానికి, గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికు డిలా పని చేయాలని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. పార్టీ కోసం మనందరం కష్టపడాలని పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌దే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ శారద-శ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ముస్తాఫా, ఎంపీటీసీ వెడ్మా మాన్కు, దుర్గం సునీత-రాజలింగం, సర్పంచ్‌లు నిమ్మతోట రాజమణి-శివయ్య, దుర్గం శంకర్, ముష్కే అంజన్న, నాగావత్ సురేశ్ నాయక్, ఉప సర్పంచ్ మాణిక్యరావ్, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, డీటీ తెలంగ్‌రావు, ఆర్ఐ పీవీ నర్సయ్య,బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ముడికే ఐలయ్య యాదవ్, రాజనర్సయ్య, రైతు బంధు గ్రామ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కంటితుడుపుగానే పరిహారం

సిరిసిల్ల : యాసంగి పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం, వడగండ్లతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. పంట నష్టం సర్వేలో 33 శాతం పంట దెబ్బతింటేనే పరిహారం కిందికి రావడంతో చాలా మంది రైతులకు నిరాశే ఎదురైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో రైతులు యాసంగిలో అకాల వర్షానికి పెద్ద ఎత్తున పంట దెబ్బతిన్నా కంటి తుడుపు సాయం మంజూరైందని రైతులు భావిస్తున్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత నెల 17 నుంచి 21వ తేదీ వరకు వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటల్లో 219 మంది రైతులకు సంబంధించి 192 ఎకరాల్లో నష్టం వాటిల్లిన దానికి ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి పది వేల చొప్పున రూ. 19. 20 లక్షలు పరిహారం ప్రకటించారు. కేవలం ఐదు మండలాలకు సంబంధించిన రైతులకు మాత్రమే పరిహారం అందించనున్నారు. మిగతా మండలాల్లో కొద్ది మేరకు పంటలు దెబ్బతినా వాటిని పరిగణలోకి తీసుకోలేదు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్షాలకు పంట నష్టపోతే కేవలం ఐదు మండలాలకే పరిహారం అందించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ సర్వేలో ప్రభుత్వం నిబంధనల ప్రకారం 33 శాతం పంట నష్టం జరిగితేనే గుర్తిస్తారు. యాసంగిలో అన్ని మండలాల్లో పంటల్లో వరి, మొక్కజొన్న, మామిడి దెబ్బతింది. జిల్లాలో యాసంగిలో 1. 72 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా వరి 1. 70 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 753 ఎకరాలు, నువ్వులు 167 ఎకరాలు, గోధుమ 87 ఎకరాల్లో సాగైంది. అల్పపీడన ప్రభావంతో వడగండ్ల వర్షానికి జిల్లాలో 5 వేల ఎకరాల వరకు వరి, 290 ఎకరాల వరకు మామిడితో పాటు మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ప్రాథమికంగా అంచానా ఉంది. ప్రభుత్వం మాత్రం జిల్లాలోని 219 మంది రైతులకు 192 ఎకరాలు రూ. 19. 20 లక్షల పరిహారం మంజూరు చేశారు. 90 రోజుల్లో బాధిత రైతు ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయి. వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలులతో అరుగాలం

కష్టపడి పండించిన పంటలు ప్రతి యేటా చేతికి అందకుండానే పోతున్నాయి. గత మూడేళ్లుగా పంటలు దెబ్బతిన్న ప్రతిసారి వ్యవసాయ శాఖ సర్వే చేయడం, నివేదికలు ప్రభుత్వానికి పంపించినా పరిహారం మాత్రం అందడం లేదు. గతంలో దెబ్బతిన్న పంటలకు ఎంతో కొంత పరిహారం ప్రభుత్వం అందించేది. అధిక వర్షాలు, వడగండ్లతో ఖరీఫ్, రబీ ప్రతి సీజన్‌లోనూ రైతులు పంట నష్టాన్ని చవిచూస్తున్నారు. గతంలో జిల్లాలో సిరిసిల్ల, చందుర్తి, వేములవాడ, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి మండలాల్లో వరి, పత్తి, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. ప్రభు త్వానికి పంపిన నివేదిక ప్రకారమే 3,653 మంది రైతులకు సంబంధించి 2021- 22 సంవత్సరంలో 1195 హెక్టార్ల వరకు పంట నష్టానికి సంబంధించి రూ. 2. 52 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఉన్నది. ఇప్పటి వరకు వాటికి సంబంధించిన ఊసే లేదు. పంటలు దెబ్బతిన్న ప్రతిసారి ఎకరానికి రూ. 15 నుంచి 20 వేల వరకు నష్టపోతున్నారు. ఈ సారి యాసంగి సీజన్‌లో రైతులు పంటనష్టం కేసీఆర్ పంట నష్టాన్ని పరిశీలించి ఎకరానికి రూ పది వేల పరిహారం ప్రకటించారు. గతంలో జాతీయ విపత్తు కింద ఇచ్చిన పంటనష్టం ఇన్‌పుట్ సబ్సిడీ జీవో ముగిసి దాదాపు మూడేళ్లు దాటిపోయింది. అప్పటి నుంచి పకృతి కన్నెర్ర చేసి పంటనష్టం వాటిల్లినా నివేదికలకే పరిమితం అవుతూ పరిహారం కోసం రైతులు ఎదురు చూసే పరిస్థితి నెలకొంది.

సర్పంచులు, ఎంపీటీసీలపై చిన్నచూపు

హుస్నాబాద్ం : బీఆర్ఎస్ పార్టీలో తమకు గుర్తింపు కరువైందని, ఎమ్మెల్యే కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ తమను చిన్నచూపు చూస్తున్నారని హుస్నాబాద్ మండల సర్పంచులు, ఎంపీటీసీలు వాపోయారు. గెలిచిన నాటి నుంచి తాము చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్య తీర్చాలని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదని ఆందోళన చేపట్టారు.హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మానస ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎసకు చెందిన సర్పం చులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని, కానీ వారి విశ్వాసాన్ని పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లు పూరైనా కనీసం ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేకపోయామని, కొత్తగా పింఛన్లు లేవని, దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు లేదని వాపోయారు. గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాలువల పనుల బిల్లులు చెల్లించడం లేదని, పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారిందని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఎంపీటీసీలకు ప్రత్యేక ని?ధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు చెప్పుకుందామంటే ఎమ్మెల్యే మండల సమావేశానికి హాజరుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులు ఆగిపోయాయని తెలిపారు. ఎనిమిది నెలల నుంచి అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రావడం లేదన్నారు. పంచాయతీ కార్మికులకు ఆరుమాసాల వేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఈ డిమాండ్లను వారం రోజులలోపు ప్రభుత్వం తీర్చే విధంగా ఎమ్మెల్యే కృషి చేయాలని, లేదంటే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధంగా ఉన్నట్లు సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీ లకావత్ మానసకు తమ సమస్యల డిమాండ్ల పత్రాన్ని అందజేశారు.

పంచాయతీ కార్మికులకు

కనీసవేతనం అమలు చేయాలి

గజ్వేల్, : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని పాలకేంద్రం నుంచి సంగాపూర్ కమాన్ మీదుగా ఐవోసీ వరకు ర్యాలీ నిర్వహించి, ఐవోసీ గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవో అహ్మద్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే గ్రామపంచాయతీ కార్మికులు ఎలా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఐదేళ్లుగా వేతనాలు పెంచకుండా జీపీ కార్మికులను ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తున్నదని, రూ. 8,500లతో కుటుంబం ఎలా గడుస్తుందని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీల్లో పనిచేసే కార్మికుల్లో 99శాతం మంది దళిత, నిరుపేదలేనని, వారికి కనీసం గ్రామాల్లో కనీసం అప్పులు కూడా పుట్టడం లేదన్నారు. ప్రతి నెలా ఇవ్వవలసిన సబ్బులు, నూనెలు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వడం లేదని, బీమా సౌకర్యం కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బకాయిపడిన వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 30శాతం పీఆర్‌సీని అమలు చేయాలని

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్
CITU

డిమాండ్ చేశారు. వారితో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు యాదగిరి, బాబురావు, ఎల్లం, కనకవ్వ, రేణుక, బాలమణి, నగే?శ్, నాగరాజు, జహంగీర్, లక్ష్మి, గణేశ్, చెన్నయ్య, అనిల్, శ్రీనివాస్,. పోశయ్య, అర్జున్ తదితరులున్నారు.

పంట నష్ట పరిహారం ఏది..?

కరీంనగర్ :అధైర్యపడకండి.. నేనున్నాను.. అన్న ముఖ్యమంత్రి అన్న మాటల తో గుండె ధైర్యాన్ని పెంచుకున్న రైతులలో మెల్లమెల్లగా అది సడలి పోతున్నది. మార్చి చివరి వారంలో కురిసిన అకాల వర్షాలతో తీవ్ర పంట నష్టం జరిగింది. వరి, మొక్కజొన్న నేలవాలగా, మామిడి కాయలు రాలిపోయాయి. వాటర్ మిలన్, మస్క్ మిలన్ లాంటి తోటలు చేతికి రాకుండా పోయాయి. అకాల వర్షాలతో రైతులు నష్ట పోయారన్న విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి వెంటనే స్పందిం చారు. మార్చి 23న జిల్లాల్లో పర్యటించి నష్టపోయిన పంట చేల వద్దకు వచ్చి రైతులను పరామర్శించి వారికి జరిగిన నష్టాల గురించి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, తానున్నానని భరోసా నింపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎకరాకు 10 వేల రూపాయల సహాయం అందిస్తామని ప్రకటించారు. నష్టపోయిన రైతులు కోలుకునేందుకు ఈ సహాయం తోడ్పడుతుందని, గతంలో మాదిరిగా ఏళ్ల తరబడి ఎదురుచూడకుండా వారం రోజుల్లో పంట నష్టానికి ప్రభుత్వ సాయం అందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2,28,258 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారని, ఇందు కోసం వెంటనే 228 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటనతో పంట నష్టం జరిగిన విషయాన్ని కూడా మర్చిపోయి రైతులు ఎంతో ఆనందపడ్డారు. వారం రోజుల్లోగా తమకు జరిగిన నష్టానికి ప్రభుత్వ సాయం అందుతుందని ఆశించారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి వెళ్లి 27 రోజులు గడిచినా ఆ సహాయం ఎప్పుడు అందుతుందో రైతులకు అర్థంకాని పరిస్థితి ఎదురవుతున్నది. గ్రామాల్లో తిరిగే వ్యవసాయ విస్తరణ అధికారుల నుంచి మొదలుకొని జిల్లాస్థాయి అధికారుల వరకు, ఇతర అధికారులు కూడా పంట నష్టం సహాయం ఎప్పుడు వస్తుందని అడిగితే మౌనమే సమాధానమ వుతున్నదని రైతులు అంటున్నారు. జిల్లాలో మార్చి చివరి వారంలో కురిసిన వర్షాలతో 13,500 ఎకరాల్లో వరి, 7,800 ఎకరాల్లో మొక్కజొన్న, 1600 ఎకరాల్లో మామిడి తోటలు, 250 ఎకరాల్లో వాటర్ మిలన్, మస్క్ మిలన్ తోటలు నష్ట పోయాయని వ్యవ సా యాధికారులు ప్రాథమిక నివేదికలిచ్చారు. ఈ నివేదికల ప్రకారం ఆయా రైతులకు 23 కోట్ల రూపాయల మేరకు సహాయం అందుతుందని అందరూ ఆశించారు. ఆ

తర్వాత లెక్కలు మారాయనే విషయం తెలిసి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వడగళ్ల వానకు వరి, మొక్కజొన్న నేల పడిపోయినా పంట నష్టం ఏమి ఉండదని, కొద్ది ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగిందని వ్యవసాయాధికారులు రిపోర్టులు పంపించారని రైతులు ఆందోళన చెందుతున్నారు. 30 శాతం పంట నష్టం జరిగితేనే దానిని నష్టంగా పరిగణిస్తామని, ఆ మేరకు జిల్లాలో నష్టం జరగలేదని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారని మండలాల్లో రైతులు వాపోతున్నారు. జిల్లాలో 8,000 నుంచి 9,000 ఎకరాల్లో మాత్రమే పంట నష్టాన్ని నమోదు చేశారని సమాచారం అందుకున్న రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎన్ని ఎకరాల్లో పంట నష్టపోయింది, ఏయే రైతులకు ఎంత నష్టం వాటిల్లింది వివరాలను వ్యవసాయశాఖ వెల్లడించకుండా రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏమున్నదని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ప్రభుత్వానికి పంపించిన నివేదిక మేరకైనా ఆర్థిక సహాయంఎప్పుడు అందుతుందంటే జవాబిచ్చేవారే లేకుండా పోయారని రైతులువాపోతున్నారు. వర్షాలకు నేలవాలిన వరి పొలాల్లో, మొక్కజొన్నచేలలో దిగుబడి తగ్గుతుందని, ఆశించిన మేరకు పరిహారం రాదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కొంత పంట వచ్చినా అది బాగున్నట్లుగానేగుర్తిస్తూ వ్యవసాయశాఖ అధికారులు అన్యాయం చేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ప్రాథమిక అంచ నాలంటూ వ్యవసాయశాఖ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక మేరకే పంట నష్టానికి ఆర్థికసహాయం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయశాఖ వెంటనే పంట నష్టం వివరాలను, రైతుల వివరాలను, వారికి అందే సహాయం వివరాలను వెల్లడించి కార్యాలయాల వద్ద రైతులు చూసుకునేందుకు వీలుగా ఉంచాలని వారు కోరుతున్నారు.

రైల్వే లాజిస్టిక్స్‌హబ్‌పై అవగాహన ఏదీ!

తూప్రాన్: మెదక్ జిల్లా తూప్రాన్-మనోహరాబాద్ మండలాల్లో హెచ్ఎండీఏ పరిధిలో రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం రైల్వేట్రాక్‌కు సమీపంలో ఉన్న భూములను ల్యాండ్‌పూలింగ్ ద్వారా సేకరించాలని ప్రతిపాదించింది. ఈమేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మెట్రోపాలిటన్ కమిషనర్ (హెచ్ఎండీఏ) నుంచి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. ప్రతిపాదిత భూములను పరిశీలించాలని తూప్రాన్ ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. రైతులు సుముఖత వ్యక్తంచేస్తే భూసేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు కోసం రైల్వేట్రాక్‌కు సమీపంలో ఉన్న 806. 37 ఎకరాల భూమి సేకరించాలని గుర్తించారు. ఈ భూముల్లో రైల్వే రేక్ పాయింట్లు, స్టాక్‌లు నిల్వ చేసే గోదాములు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇందుకోసం తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి శివారులో సర్వే నంబర్లు 44, 45, 71 నుంచి 76, 78, 86 నుంచి 90, 97లోని 146. 32 ఎకరాలు, వెంకటాపూర్ (పీటీ) శివారులోని సర్వే నంబర్లు 4 నుంచి 17, 19 నుంచి 68, 75, 79 నుంచి 145, 153 నుంచి 160, 213, 214లోని 531. 38 ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట శివారులో సర్వే నంబర్లు 34 నుంచి 43, 224 నుంచి 240 వరకు ఉన్న 128. 07 ఎకరాలు గుర్తించారు. పట్టా భూములను ల్యాండ్‌పూలింగ్ కింద సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధి చేసిన అనంతరం మొత్తం భూమిలో రైతులకు 60 శాతం అప్పగించి.. మిగిలిన 40 శాతం ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించారు.రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు కోసం ల్యాండ్‌పూలింగ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంపై రైతుల నుంచి వ్యతిరేకత ఎదురవుతున్నది. భూసేకరణ విషయం బయటకురావడంతో ప్రతిపాదిత గ్రామాల్లో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాగు

Tamilnadu
Kerala
TN47 1465

భూములు తీసుకుంటే జీవనోపాధిని కోల్పోతామని వాపోతున్నారు. భూసేకరణ చేపట్టవద్దని వెంకటాపూర్ (పీటీ), బ్రాహ్మణపల్లి, లింగారెడ్డిపేట గ్రామాలకు చెందిన రైతులు ఇటీవల కలెక్టర్‌కు విన్నవించారు. ల్యాండ్‌పూలింగ్ పథకంపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. ఈ పథకం కింద పట్టా భూములు సేకరిస్తే అభివృద్ధి చేసిన భూమిలో 60 శాతం తిరిగి రైతులకే కేటాయిస్తారు. ఆ విషయాన్ని రైతులకు వివరించడంలో అధికారులు విఫలమయ్యారు. అభివృద్ధి చేసిన అనంతరం భూముల విలువ పెరుగుతుందని, 60 శాతం భూమి తిరిగి రైతులకే రావడంతో లాభం ఉంటుందని చెప్పలేకపోతున్నారు. కచ్చితమైన సమాచారంతో రైతులకు అవగాహన కల్పిస్తే భూములిచ్చేందుకు ముందుకువచ్చే అవకాశం ఉంటుంది. రైల్వే లాజిస్టిక్‌హబ్, రేక్‌పాయింట్ ఏర్పాటయితే చుట్టుపక్కల భూమల విలువ కూడా పెరుగుతుంది. రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు చేసేందుకు పట్టా భూములు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. ఇందుకోసం ఎకరాకు రూ. 15 లక్షల లోపే పరిహారం ఇస్తారని రైతులు చర్చించుకుంటున్నారు. ల్యాండ్‌పూలింగ్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. భూములను అభివృద్ధి చేసిన అనంతరం రైతులకు ఎకరాకు 1,800 గజాలు చొప్పున ఇస్తేనే అంగీకరిస్తాం.

పోలవరంతో మునకే

భద్రాచలం, : పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలంతో పాటు సమీప గ్రామాలకు ముంపు ముప్పు పొంచి ఉందని సాగునీటిరంగ నిపుణులు చేస్తున్న హెచ్చరికలు అక్షరసత్యాలని తేలింది. ఈ బహుళార్థకసాధక ప్రాజక్టుతో తెలంగాణ పరిధిలోని భద్రాచలం, బూర్గంపాడు సహా సమీప గ్రామాలకు ముంపు ప్రమాదం ఉంటుందని ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. దీనిపై గతంలోనే పలు మార్లు సాగునీటి ఇంజనీరింగ్ నిపుణులు ప్రొఫెసర్ శివాజీరావు, విద్యాసాగర్‌రావు, వెంకటరెడ్డిలు హెచ్చరించారు. భద్రాద్రి ఏజెన్సీవాసులు సైతం రెండు దశాబ్దాలుగా పోలవరం ముంపు సమస్యపై గొంతెత్తుతున్నారు. అయినా ఎవరూ ఈ ప్రాంతవాసుల మొరను ఆలకించలేదు. గతంలోనే మణుగూరు భారజల కర్మాగారం, భద్రాచలం రామాలయ పరిసర ప్రాంతాల్లో సర్వే చేసి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించాలని పీపీఏ, ఏపీఈలను సీడబ్ల్యూసీ ఆదేశించింది. కానీ ఏపీ మాత్రం ఇప్పటి వరకు అందులో కేవలం ఒక్క బూర్గంపాడు ముంపునకు సంబంధించిన సమాచారం మాత్రమే తెలంగాణకు అందజేసింది. సీడబ్ల్యూసీ సూచించిన విధంగా సంయుక్త సర్వేతో పాటు అయితే ఇంతకాలం పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపు లేదని వాదిస్తూ వచ్చిన ఆంధ్రప్రదేశ ప్రభుత్వం కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) ఆదేశాల నేపథ్యంలో ఎట్టకేలకు పోలవరంతో భద్రాచలం, బూర్గంపాడు పరిసర గ్రామాలకు ముంపు ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవమేనని అంగీకరించింది. పోలవరం బ్యాక్‌వాటర్‌పై సీడబ్ల్యూసీ ఆదేశాలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం ఒక మ్యాప్‌ను తెలంగాణకు అందించింది. పోలవరంలో 150అడుగులు(45. 72 మీటర్ల)వద్ద నీటిని నిల్వ చేసినప్పుడు బూర్గంపాడు, భద్రాచలం పరిసరాల్లో ఉన్న ఆరు గ్రామాలపై ముంపు ప్రభావం ఉంటుందని తేలింది. గతంలోనే మణుగూరు భారజల కర్మాగారం, భద్రాచలం రామాలయ పరిసర ప్రాంతాల్లో సర్వే చేసి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించాలని పీపీఏ, ఏపీఈలను సీడబ్ల్యూసీ ఆదేశించింది. కానీ ఏపీ మాత్రం ఇప్పటి వరకు అందులో కేవలం ఒక్క బూర్గంపాడు ముంపునకు సంబంధించిన సమాచారం మాత్రమే తెలంగాణకు అందజేసింది. సీడబ్ల్యూసీ సూచించిన విధంగా సంయుక్త సర్వేతో పాటు ఇతర అంశాలపై ఇప్పటికీ ఏపీ ప్రభుత్వం

ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతో కాలంగా ముంపు ప్రమాదం పొంచి ఉందని ఆవేదన చెందుతున్న భద్రాచలం ఏజెన్సీవాసులు తాజాగా ఏపీ ప్రభుత్వమే దీన్ని అంగీకరించడంతో ఇకనైనా ముంపు నుంచి రక్షణ కల్పించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సాగునీటి ఇంజనీరింగ్ నిపుణులు ప్రొఫెసర్ శివాజీరావు, విద్యాసాగర్‌రావు, వెంకటరెడ్డిలు హెచ్చరించారు. భద్రాద్రి ఏజెన్సీవాసులు సైతం రెండు దశాబ్దాలుగా పోలవరం ముంపు సమస్యపై గొంతెత్తుతున్నారు. అయినా ఎవరూ ఈ ప్రాంతవాసుల మొరనుపోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే బ్యాక్‌వాటర్ కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాలతో పాటు చత్తీసగఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన సరిహద్దుల్లోని గోదావరి నదీ పరివాహక గ్రామాలు ముంపునకు గురికానున్నాయి. అయితే ఈ ముంపు ప్రభావం భారీగానే ఉంటుందని ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో మరోసారి వర్షాకాలం సీజనలోపు సంయుక్త సర్వే నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది. తద్వారా ముంపు ఎంత మేరకు ఉంటుందనేది అధికారికంగా గుర్తించి తక్షణ చర్యలు చేపడితే భద్రాచలం, బూర్గంపాడు పరిధిలో ముంపు బెడద తప్పే అవకాశం ఉంటుంది. నాణ్యతతో పనులను పూర్తి చేస్తేనే ముంపు ముప్పు తొలుగుతుందని ఈ ప్రాంతవాసులు అభిప్రాయపడుతున్నారు.

రూ.కోట్ల స్థలంపై ఓ రాజకీయపార్టీ కన్ను!

అనంతపురం : రూ.కోట్ల విలువైన హెచ్చెల్సీ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారు. అయినా.. ఇదేమని అడిగే నాథుడే లేడు. ఈక్రమంలోనే ఆ స్థలంపై ఇటీవల అధికార పార్టీ నాయకుల కన్ను పడింది. ఎలాగైనా సరే లీజు పేరుతో ఎకరన్నర స్థలం నొక్కేసేందుకు ఓ రాజకీయపార్టీ అధికారులపై తీవ్ర ఒత్తిడి పెంచింది. నగరం నడిబొడ్డున జలవనరుల శాఖ హెచ్చెల్సీకి సంబంధించి సుమారు 22ఎకరాల స్థలం ఉంది. ఇది రూ.కోట్ల విలువ చేస్తుంది. దాన్ని పరిరక్షించుకోవాల్సిన అధికారులు మిన్నకుండిపోతున్నారు. మొదట 37 ఎకరాలు ఉన్న స్థలాన్ని ప్రస్తుతం 26ఎకరాలకే పరిమితం చేశారు. అందులో కూడా ప్రస్తుతం 22ఎకరాలు మాత్రమే మిగిలింది. ఇందులో 3ఎకరాలు ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించగా మిగిలిన 19ఎకరాలు మాత్రమే జలవనరుల శాఖలోని హెచ్చెల్సీ ఆధీనంలో ఉంది. హెచ్చెల్సీ క్వార్టర్స్‌కు సంబంధించిన స్థలాన్ని ఇప్పటికే పలు కార్యాలయా లకు కేటాయించారు. ఇందులో త్రీటౌన పోలీసస్టేషన, దిశ పోలీసస్టేషన, మైనింగ్ ఆఫీస్, అగ్రికల్చర్ జేడీ ఆఫీస్, హంద్రీనీవా ఆఫీసలకు, ఓ కోర్టుకు సుమారు 3ఎకరాలకుపైగా కేటాయించారు. కొంత స్థలంలో ప్రార్థనా మందిరాలు వెలిశాయి. అంతేగాక ఓ కల్యాణమండపం, ట్రస్టు ఏర్పాటు చేసి లైబ్రరీ ఓపెన చేస్తామని చెప్పారు. ఓ ఫంక్షనహాల్ నిర్మించడంపై వివాదం రేగింది. ఇలా కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలంపై అందరి కన్ను పడింది. ఈక్రమంలో అవకాశం వచ్చిన ప్రతిసారీ స్థలాన్ని ఆక్రమించేస్తున్నారు. 37ఎకరాల స్థలాన్ని ఆక్రమణలు, కేటాయింపులకు పోగా 19 ఎకరాలకు మిగిల్చారు. హెచ్చెల్సీ స్థలంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అడిగేనాథుడే లేడు.

అయితే అక్రమ నిర్మాణాలు, అద్దె భవనాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో బకాయి ఉన్న అద్దెమొత్తాన్ని చెల్లించారు. అయితే ఇప్పటి వరకు ఉన్న లీజులు రద్దు చేస్తామని, తిరిగి రెన్యువల్ చేసుకోవడానికి వీలు లేదని, స్థలం మొత్తం జలవనరుల శాఖకు అప్పగించాలని సూచించినట్లు సమాచారం. దీనిపై కూడా అధికారపార్టీ నేతలు ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. విలువైన హెచ్చెల్సీ ఎకరన్నర స్థలంలో అధికారపార్టీ జిల్లా కార్యాలయాన్ని నిర్మించుకోవడానికి యత్నిస్తోంది. 33ఏళ్ల పాటు ఎకరన్నర స్థలాన్ని లీజుకు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులపై తీవ్ర ఒత్తిడి చేస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ ఇచ్చిన లేఖ జలవనరుల శాఖలో తీవ్ర దుమారం రేపుతోంది. మెజార్టీ అధికారులు స్థలాన్ని లీజుకు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. అయితే జలవనరుల శాఖలో ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు లోలోపల గుట్టుగా సహకరిస్తున్నారనే అనుమానాలు ఆశాఖలో కలుగుతున్నాయి.

బీజేపీని అడ్డుకోవడంలో కాంగ్రెస్ విఫలం

ఖమ్మం : బీజేపీని అడ్డుకోవడంలో కాంగ్రెస్ విఫలమయ్యాయని, అందుకే దేశానికి మతోన్మాదముప్పు ఏర్పడిందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విమర్శించారు. సీపీఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన సీపీఐ ప్రజాపోరు యాత్ర ఖమ్మం చేరుకోగా మంత్రి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎసకు కమ్యూనిస్టులు రెండు కళ్లు లాంటివని, జాతీయస్థాయిలో విపక్షాలు ఐక్యంగా లేకపోవటంతోనే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి రాగలిగిందని, బీజేపీతో ఉన్న ముప్పును గుర్తించిన టీఆర్ఎస్... బీఆర్ఎసగా మారిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తమ్మినేని, కూనంనేని సీపీఎం,సీపీఐ రాష్ట్ర కార్యద ర్శులుగా పనిచేయడం ప్రస్తుత సమయంలో సమాజానికి మంచి పరిణామమన్నారు. బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ ఉమ్మడిగా బీజేపీని ఎదుర్కొంటామని.. ఉమ్మడి ఖమ్మంలో పదికి పది సీట్లు గెలిచి తీరుతామన్నారు. ఎనిమిది రాష్ట్రాల్లో బీజేపీ దొడ్డిదారిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చిందని, బండి సంజయ్ బండ బూతులు తిడుతూ రాజకీయాలు చేస్తున్నారని ఆయనకు గుండు పగిలేలా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జనధన ఖాతాలో రూ.15లక్షలు వేస్తామని ప్రకటించిన మోదీ కనీసం 15పైసలు కూడా వేయలేదని ఎద్దేవాచేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీపీఎం,సీపీఐలకు కలిపి ప్రతీ నియోజకవర్గంలో 20వేల నుంచి 25వేల ఓట్లున్నాయని, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పైసా ఖర్చు పెట్టకుండా కొత్తగూడెం, ఖమ్మం, పాలేరులో పోటీ చేస్తే కమ్యూనిస్టుల సత్తా చూపిస్తామని సవాల్ విసిరారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించబోమన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు చేసేందుకు అనుమతి ఉండదన్నారు. రూ.400 కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం నిర్మాణం చేస్తే అది మసీదు రూపంలో ఉందని, అధికారంలోకి వస్తే కూలగోడతామని బండి సంజయ్ అంటున్నారని మండిపడ్డారు. సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజాపోరుయాత్రలో 80మంది పాల్గొన్నారని ఇప్పటి వరకు 8మంది వడదెబ్బకు గురైనారని, ఎంతటి ఎండ తీవ్రతనైనా తట్టుకొని మతోన్మాదంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఏపూరి లతాదేవి, మేకల శ్రీనివాసరావు, కొండపర్తి గోవిందరావు, వెంకటనారాయణ, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, జానిమియా, కళావతి, తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెం టౌన్: సీపీఐ ప్రజాపోరుయాత్ర భద్రాద్రి జిల్లాలో ముగిసింది. ఈ సందర్భంగా కొత్తగూడెం సూపర్‌బజారుసెంటరులో జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేసి సాధించిన కార్మికచట్టాలను కాలరాసేలా వ్యవహరిస్తు న్న బీజేపీని తరిమికొట్టేందుకు అన్నివర్గాల ప్రజలు సిద్ధమవ్వాలన్నా రు. నిత్యావసర ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రంలోని బీజేపీని గద్దెదించేందుకే బీఆర్ఎసతో స్నేహం చేస్తున్నామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్‌పాషా మాట్లాడుతూ గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ప్రజలకు ఇచ్చినహామీలను అమ లుచేయాలని డిమాండ్ చేశారు. సభలో పార్టీ రాష్ట్రకార్యవర్గసభ్యు డు బొల్లోజు అయోధ్య నాయకులు బందెల నర్సయ్య, శ్రీనివాసరెడ్డి, కె.వెం కటేశ్వరరావు,లక్ష్మికుమారి, ప్రసాద్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్రంగడ్డ బ్రిడ్జి నిర్మాణంలో...

జాప్యంపై అసహనం

గద్వాల : 'గుర్రంగడ్డ ప్రజల అవస్థలను, బాధలను అర్థం చేసుకొని, ముఖ్యమంత్రి గద్వాల కు వచ్చినప్పుడు బ్రిడ్జి మంజూరు చేయించాను. నాలుగేళ్లు గడిచినా పనులు నత్తనడకన సాగుతున్నాయి' అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించేందుకు గుర్రంగడ్డకు వెళ్తూ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం బ్రిడ్జిని మంజూరు చేయించానని, వెంటనే జీవో విడుదల కావడంతో పాటు టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. కానీ ఇప్పటికీ పిల్లర్ల నిర్మాణమే కొనసాగుతోందని విమర్శించారు. కాంట్రాక్టర్ నిర్ల క్ష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను పూర్తి చేయించా లని అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గుర్రంగడ్డలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామ సర్పంచు బాలక్రిష్ణారెడ్డి రూ.80లక్షల సీసీ రోడ్లు, మట్టి పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేశాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, సర్పం చు బాలక్రిష్ణారెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రమేష్ నాయుడు, నాయకులు నీలేశ్వర్‌రెడ్డి, బీచుపల్లి, జగన్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీను ఉన్నారు. పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ గొప్పవరమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 44 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్‌గౌడు, ఎంపీటీసీ సభ్యుడు శంకర్, తహసీల్దార్ వెంకటేశ్, ఆర్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. మైనారిటీలకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తన సొంత ఖర్చుతో 1,500 పేద మైనార్టీలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు సాయిసాకేత్‌రెడ్డి చేతుల మీదుగా రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, పీఏసీఎస్ డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్‌గౌడు, వైస్ చైర్మన్ బాబర్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్ చేయాలి

నారాయణపేట : ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. నారాయణపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ వివరాలు, ప్రక్రియ, రికార్డు గదులు, స్టాంప్‌ల నిల్వలు తదితర విషయాలను సబ్ రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసు కున్నారు. ఆస్తుల విక్రయాలు, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన లింక్ పత్రాలు తప్పక పరిశీలించాలని, ఆస్తులు కొనుగోలు, అమ్మకం దారులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్‌ల ద్వారా మధ్య తరగతి ప్రజలకు ఇసుకను తక్కువ ధరకు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ శ్రీహర్ష పేర్కొన్నారు. సామాన్యులకు ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చేందుకే మన ఇసుక వాహనం పేరుతో టీఎస్ఎం.సీజీజీ.జీఓవీ.ఇన్/హెూం అందుబాటులో ఉందన్నారు. ఇసుక అవసరమున్న వారు సదరు వెబ్‌సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. బ్యాంకు లింకేజీ, రుణాల వసూళ్లు సకాలంలో లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, సిబ్బందితో బ్యాంకు లింకేజీ, రుణాల వసూళ్లు, యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై సమీక్షించి, మాట్లాడారు. నిర్ణీత ప్రకారం వీవోల సమావేశాలు నిర్వహించాలని, రికార్డులు రాయాలని, ప్రతీ సంఘం ఏ గ్రేడ్‌లో ఉండాలని, సంఘాలకు మంజూరు చేసిన రుణాలను వందశాతం రికవరీ చేయాలని ఆదేశించారు. ఒక్కశాతం మించి ఎన్‌పీఏలు ఉండకుండా సమీక్షించుకోవాలని, డీఆర్డీవో పర్యవేక్షణ ఉండాలని, పీఎం ఎఫ్ఎంఈ గ్రౌండింగ్‌లో సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే కొనాలని, అధికారులు పర్యవేక్షించాలని, టార్పాలిన్లు, తూకం మిషన్లు తదితర వాటిని సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన రోజే రైతు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఏపీఎం క్షేత్ర పర్యటన చేయాలన్నారు. డీఆర్డీవో పీడీ గోపాల్‌నాయక్, అదనపు డీఆర్డీవో అంజయ్య, డీపీఎంలు పాల్గొన్నారు.

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా విద్యార్థినులకు ఇండియన్ స్ట్రగల్ ఫర్ ఇండిపెండెన్స్ పుస్తకాలను గురువారం కలెక్టర్ శ్రీహర్ష కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణమాచారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకమేదీ?

అలంపూర్ చౌరస్తా, : ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా గర్భం దాల్చినప్పటి నుంచి విడతలవారీగా మొదటి వైద్య పరీక్షలు చేయించుకున్నప్పుడు రూ.3 వేలు, అయిదు నెలలు నిండిన తర్వాత ఏఎన్‌సీ చెకప్ పూర్తయ్యాక మరో రూ.3వేలు, ఆ తర్వాత కాన్పులో అమ్మాయి పుడితే రూ.5వేలు, అబ్బాయి పుడితే రూ.4వేలు నాలుగో విడత నగదు కాన్పు తర్వాత బిడ్డ సంరక్షణ కోసం రూ.2 వేలు ఇలా రెండు కాన్పులకు అమ్మాయి అయితే రూ.13 వేలు, అబ్బాయి అయితే రూ. 12వేలు అందజేయ నున్నారు. ఈ నగదుతో పాటు కేసీఆర్ కిట్ కూడా అందిస్తున్నారు. ప్రసవ సమయంలో ఇచ్చే కిట్ ఎంతో ఉపయోగకరమైనది. ఇందులో దుస్తులు, బేబీ సబ్బులు, అయిల్, పౌడర్, దోమతెర, బొమ్మలు, న్యాప్‌కిన్‌లు, డైపర్ మొదలగు వస్తువులతో కూడిన బ్యాగును తల్లికి అందజేస్తారు. 2017, జూన్‌లో మొదలైన ఈ పథకం రెండేళ్లపాటు సాఫీగా కొనసాగింది. ఆ తర్వాత లబ్ధిదారులకిచ్చే కేసీఆర్ కిట్టు మాత్రమే అందుతోంది. కానీ నగదు అందడంలేదు. జోగుళాంబ గద్వాల జిల్లాలో రెండేళ్లలో మొత్తం 13,318 మంది కేసీఆర్ కిట్ పథకానికి అర్హులుగా గుర్తించారు. ఇందులో కేవలం ఇప్పటిదాక 471 మందికి మాత్రమే నగదు ప్రోత్సహకాలు అందాయి. మిగతా 12,847 మందికి నగదు అందకపోవడంతో వారు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. సుమారు రూ. 15.24 కోట్ల నిధులు జిల్లాకు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

డిజిటల్ బోధనకు రంగం సిద్ధం

నారాయణపేట, : ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు – మన బడి' పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతోంది. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునిక సాంకేతికతను జోడిస్తుంది. ఈ క్రమంలో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ టచ్ స్క్రీన్ టీవీల ద్వారా విద్యార్థులకు బోధన అందించేందుకు విద్యాశాఖ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఎంపిక చేసిన 49 పాఠశాలలకు 147 డిజిటల్ టీవీలు, బోర్డులు వచ్చాయి. 2023–24 విద్యా సంవత్సరం జూన్ ఆరంభంలో డిజిటల్ బోధనను ప్రారంభించి, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు డిజిటల్ బోధన అందించేలా చూస్తున్నారు. గ్రీన్ బోర్డ్‌ను ఏర్పాటు చేసి మధ్యలో 75 ఇంచుల టచ్ స్క్రీన్ అమరుస్తారు. గ్రీన్ బోర్డు ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి యూ ట్యూబ్, యాప్‌ల ద్వారా పాఠాలు బోధించేందుకు ఇంటర్నెట్ ద్వారా స్క్రీన్‌పై డిజిటల్ బోధన చేసేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చే విద్యా సంవత్సరం మొదటి విడతగా 49 ఉన్నత పాఠశాలల్లో 8,9,10 తరగతులకు 147 డిజిటల్ టచ్ స్క్రీన్ టీవీల ద్వారా విద్యా బోధన అందించేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే గ్రీన్ బోర్డులు, టీవీల ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయులకు త్వరలోనే డిజిటల్ బోధనపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తాం. విద్యార్థులకు సులవుగా పాఠ్యాంశాలు అర్థమయ్యేలా డిజిటల్ క్లాసులు ఎంతో ఉపయోగపడుతాయి. కలెక్టర్ సహకారంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మారుస్తాం.

హరితహారం మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలి

పెద్దపల్లి: హరితహా రంలో భాగంగా మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సంగీత సత్య నారాయణ సంబంధిత అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నెలలో హరి తహారం కార్యక్రమం జరుగుతుందని, మొక్కలు నాటేందకు సరైన ప్రాంతాల ను ఎంపిక చేయలన్నారు. కాలువలు, ప్రాజెక్టులకింద భూసేకరణ చేసిన భూమిలో నాట్లు వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్లో ప్రభు త్వం సేకరించిన భూముల్లో రైతులు నాట్లు వేసినట్లయితే మండల వ్యవసాయ అధికారులపై కఠిన చర్యలు తీసకుంటా మన్నారు. ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మనోసారి ధ్రువీకరిం చాలని తహసీ ల్దార్లను ఆదేశించారు. జిల్లాలో ఫొటో సిమిలర్ ఎంట్రీల్లో మొత్తం 593 మంది ఓటర్ల పూర్తి రికార్డులు తొలగిపోయాయని, 1644 మంది వివరాలు అసలు పోలేదని, తహసీల్దార్లు సదరు రికార్డులను మరోసారి పరిశీలించి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, లక్ష్మీనారాయణ, డీఆర్‌డీవో శ్రీధర్, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ప్రసాద్, ప్రవీన్ తదితరులున్నారు.

నిబంధనలు బేఖాతర్-యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

మునుగోడు,:మునుగోడులో నిబంధలకు పాతర వేస్తున్నారు. అనుమతి లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత శాఖాదికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో కొందరు వ్యాపార సముదాయాల కోసం అక్రమంగా నిర్మాణాలు సాగిస్తున్నారు. పభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నా సంబంధిత శా ఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన రహదారు ల వెంట సాగు భూముల్లో అనుమతులు లేకుండానే అక్ర మార్కులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపిస్తున్నారు. దీనికి మునుగోడులో అక్రమ నిర్మాణాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మునుగోడులోని భూముల ధరలకు ఇటీవల రెక్కలు వచ్చాయి. ప్లాట్లు ఒక గజానికి ప్రధాన కూడలి స్థలాల్లో రూ.20వేలు, నివాసాలకు దూరంగా, లోపటికి ఉన్న స్థలాలకు రూ.5 వేల లోపు పలుకుతుంది. ఇటీవల ఒక్కసారిగా భూముల ధరలు 5 నుంచి 10 రెట్లు అమాంతం పెరిగింది. భూములకు డిమాండ్ పెరగడంతో వ్యాపారులు మా ర్కెట్ ధరలకు అనుగుణంగా తక్కువ ధరకు వచ్చే సాగు భూములపై దృష్టి సారించారు. దీంతో వ్యవసాయానికి సంబంధించిన ప్రైవేటు భూములతో పాటు ప్రభుత్వ భూములను సైతం వదిలి పెట్టకుండా క్రయ విక్రయాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను అక్రమంగా నిర్మిస్తున్నారని పలువు రు ఆరోపిస్తున్నారు. ఈ పనులు రా త్రివేళల్లో చకచక సాగుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రధాన రహదారుల నుంచి వివిధ స్థాయిల అధికారులు ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ అక్రమ నిర్మాణ పనులను కనీసం కన్నెత్తి చూడకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ పనులతో కోట్లాది రూపాయల స్వప్రయోజనాలు పొందుతున్న అక్రమార్కులతో అధికారులు చేతులు కలిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణ పనులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా అందుకు సంబంధించి అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు చేయాలంటే ని బంధనల ప్రకారంముందుగా ఆ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పు చేయాల్సి ఉంటుంది. అందుకు రెవెన్యూ అధికారుల ద్వారా నాలా అనుమతులు పొందాలి. ప్రభుత్వ భూ ముల్లో మాత్రం నిర్మాణా లకు ఎలాంటి అనుమతులు లేవని నిబంధనలు ఉన్నాయి. అందుకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
SS Printers, (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**